**PROFESSOR JAYASHANKAR TELANGANA STATE AGRICULTURAL UNIVERSITY**
**Admn. Office, Rajendranagar, Hyderabad**

PRO/176/2018. తేది:27-11-2018

వి.సుధాకర్
పౌరసంబంధాల అధికారి

పత్రిక ప్రకటన

దేశంలో వ్యవసాయరంగం భవిష్యత్తు నేటి విద్యార్థుల చేతుల్లోనే ఉందని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డా॥వి.ప్రవీణ్‌రావు అన్నారు. ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు, యువ అధ్యాపకులతోపాటు దక్షిణాదికి చెందిన 8న వ్యవసాయ విశ్వవిద్యాలయాల విద్యార్థులకు డిజిటల్ టెక్నాలజీస్‌పై అవగాహన కల్పించేం దుకు "అగ్రి డిజిటల్ కనెక్ట్" పేరుతో విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో కన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ తెలంగాణ ఛాప్టర్‌తో కలిసి ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగి ంచారు. రైతులకు మెరుగైన సేవలు అందించి వారి ఆర్థిక, సామాజిక అభివృద్ధికి డిజిటల్ టెక్నాల జీస్‌ను విరివిగా వాడాలని సూచించారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నిపుణులు వ్యవసాయరంగ నిపుణులు కలిసి సంయుక్తంగా పనిచేస్తే రైతులకు మేలైన సేవలు అందుతాయన్నారు. సాంకేతిక పరిజ్ఞానంలో మన చుట్టూ వస్తోన్న మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ వాటిని వ్యవసాయ రంగానికి అన్వయించుకో వడానికి అప్రమత్తతో వ్యవహరించాలని సూచించారు. ఐ.ఒ.టి, రోబోటిక్స్, బిగ్‌డెటా అనలిటెక్స్ వంటి సమాచార సాంకేతిక పరిజ్ఞానం రైతుల ముంగిటకు తీసుకువెళ్ళేందుకు కృషి చేయాలన్నారు. ఈ సదస్సు వల్ల విద్యార్థులలో ఉన్న వ్యవసాయ పరిజ్ఞానానికి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ జోడించడం వల్ల ఎలాంటి సేవలు రైతులకు అందించవచ్చు అన్న అంశాలపై సృజనాత్మకతతో ఆలోచించాలని సూచించారు. ఈ సమావేశంలో భాగస్వామ్యం పంచుకొన్న సిఐఐ తెలంగాణ ఛాప్టర్ ఛైర్మన్ సంజయ్‌సింగ్ మాట్లాడుతూ తరిగిపోతోన్న సహజవనరులతో అధిక దిగుబడి సాధించేందుకు అవసరమైన పరిజ్ఞానం రైతులకు అంది ంచాలని సూచించారు. గ్రామాలలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి పట్టణాలకు రైతుల వలసలు నివారించేందుకు వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానం విరివిగా పెరుగాలని అన్నారు. పంటలసాగు ఖర్చులను తగ్గించి, వారి సామాజిక, ఆర్థికప్రగతికి ఐటి వంటి టెక్నాలజీ ఉపయోగపడాలన్నారు.

సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ అఫ్ ఇండియా డైరెక్టర్ రామ్‌ప్రసాద్ మాట్లాడుతూ అనేక రంగాలలో ఐటి విప్లవాత్మకమైన మార్పులకు దోహదం చేసిందని వ్యవసాయరంగంలోనూ ఐటి వినియోగం పెరిగి రైతుల అభ్యున్నతికి కృషి జరుగాలన్నారు. వ్యవసాయరంగంలో ఐటిని ఏ విధంగా వినియోగించాలన్న అంశంపై పరిశ్రమలు, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు కలిసి పనిచేయాలని సూచించారు. వ్యవసాయరంగంలో ఐటి వినియోగానికి విస్తృమైన అవకాశాలు ఉన్నాయని వాటిని యువత సద్వినియోగం చేసుకోవాలని సిఐఐ అగ్రికల్చర్ ప్యానల్ కన్వీనర్ జి.వి.సుబ్బారెడ్డి అన్నారు.

ఈ కార్యక్రమంలో వివిధ ఐటి కంపెనీలకు చెందిన నిపుణులు డిజిటల్ టెక్నాలజీపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

సిఐఐ సదరన్ రీజియన్ పాస్ట్ ఛైర్మన్ అనిల్‌కుమార్ ఏపూరు, సిఐఐ లైఫ్ సైన్సెస్ విభాగం నుంచి రఘు, సుభాజిత్‌సహతోపాటు విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పౌరసంబంధాల అధికారి